


2 లో..

## కల్తీ మద్యం దందాలో..

# కార్యదర్శి

జీతం సరిపోక కాంట్రాక్ట్ వర్కుల నుంచి కల్తీ మద్యం దందాకు..!

- మహారాష్ట్ర నుంచి స్పిరిట్ తెప్పించి గిరి జన ప్రాంతాల్లో నకిలీ మద్యం అమ్మకాలు
- దాస్తాండ పంచాయతీలో విధుల నిర్లక్ష్యం
- అక్రమాలకు పాల్పడు తున్నాడని ఆరోపణలు
- గ్రామస్తుల ఫిర్యాదులు వృథా
- అధికారుల మౌననికి తీవ్ర విమర్శలు
- "కఠిన చర్యలే పరిష్కారం" అని గ్రామస్తుల డిమాండ్

చేసేది పంచాయతీ కార్యదర్శి... అంతేకాక కాంట్రాక్టర్ గా మారి చివరకు కల్తీ మద్యం దందాకు దిగాడు. ప్రతి నెల జీతం సరిపోక అనధికారిక కాంట్రాక్టర్ అవతారమెత్తి, ఆ రెండు విధాలుగా డబ్బు సరిపోవడం లేదనే అత్యాశతో చివరకు కల్తీ మద్యంలోనూ తన ప్రావీణ్యాన్ని కొనసాగించాలని బొక్క బోర్ల పట్టాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకుల పల్లి మండలం తడికల పూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓర్సు గోపాలకృష్ణ ప్రభుత్వ వేతనం సరిపోక మిషన్ భగీరథ కాంట్రాక్టు పనులు, ప్రభుత్వ భవనాలకు రంగులు వేసే కాంట్రాక్టు, చెప్తా వర్క్ లతో అడ్డదారిలో బాగానే సంపాదించినట్టు సమాచారం.

● టేకులపల్లి, ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 24 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5

## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంకు స్పీకర్ నోటీసులు...?



4 లో...

## భద్రాద్రి వద్ద గోదావరి తగ్గుముఖం



4 లో...



## స్వశక్తి మహిళా పరిశ్రమలకు చేయూతనిస్తాం ...

### భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్

**చర్ల, ఆగష్టు 23 (ప్రజాజ్యోతి):** చర్ల మండలం లో శనివారం సున్నపు గుంపు గ్రామంలోని ముత్యాలమ్మ జాయింట్ లియబిలిటి గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల తినుబండారాల పదార్థాలను భద్రాచలం ఐ టి డి ఏ పీ ఓ రాహుల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి నిత్యవసరాలకు వాడుకొనడమే కాక సహజంగా దొరికే విప్పపప్పుతో మంచి ఆరోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్నరని, విప్పపువ్వుతో మంచి సహజ గుణాలు కలిగిన డ్రై ఫ్రూట్స్ మిక్స్ చేసి ఇప్పపువ్వ లడ్డులు, బర్ఫీ, చాక్లెట్లు, ఔషధ గుణాలు కలిగిన వనమూలికలతో వివిధ రకాల కారంపొడి పచ్చళ్ళు తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటున్నారని అన్నారు. వీరు తయారు చేసే ప్రతి తినుబండారాలు నాణ్యతగా ఉంటూ పిల్లలకు పెద్దలకు వారి అభిరుచికి తగ్గట్లు మంచి రుచికరంగా తయారు చేస్తున్నారని అన్నారు .ఈ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వశక్తితో తయారు చేసుకొని జీవనోపాధి

మిగతా 2 లో...




## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- గణేష్ పండుగకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.
- క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడాలి.
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2 లో..

## ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

**ఇల్లందు, ఆగస్టు 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు కోర్టును శనివారం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ సందర్శించారు. ముందుగా ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు



మిగతా 2 లో...

## స్వశక్తి మహిళా పరిశ్రమలకు చేయూతనిస్తాం

(మొదటి పేజీ తరువాయి...)



కల్పించుకుంటున్నారని అన్నారు. ఈ మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాల ప్రొడక్ట్స్ , బ్రాండింగ్, ప్యాకింగ్ విషయంలో మహిళలకు చేయూత అందించడానికి ఐటిడిఏ , ఐటిసి ద్వారా సపోర్ట్ చేయడానికి ఒక నాలుగు సంఘాలను గుర్తించామని వారు తయారు చేసే వస్తువులను పరిశీలించిన తర్వాత వారి చిన్న తరహా పరిశ్రమలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామాలలో నివసించే కుటుంబాలు చిన్నారుల తల్లిదండ్రులు వీరు తయారు చేసే ప్రతి వస్తువు ఆరోగ్యానికి నాణ్యతకి రుచికి తగ్గట్లు ఉన్నందున అందరూ కొనుగోలు చేసి ఈ పరిశ్రమలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి మీ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐ టి సి మేనేజర్ చంగల్ రావు, ప్యాకింగ్ మరియు డిజైనింగ్ కోఆర్డినేటర్ బేగ్, మహిళా సభ్యులు సమ్మక్క, మునెమ్మ, శ్రీదేవి, రమాదేవి, శిరీష, ఈశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి



(మొదటి పేజీ తరువాయి...)

ఆవరణంలో మొక్కలు నాటారు. గత ఐదు నెలలుగా నిర్మాణంలో ఉన్న మరమ్మత్తులు పనులను పర్యవేక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిదంగా పలు రికార్డులు పరిశీలించారు. ఇల్లందు కోర్టుకు కక్షిదారుల కొరకు న్యాయవాదుల కొరకు శౌచాలాయాలను ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరు నరసయ్య, దంతాల ఆనంద్, ఎస్వి. నరసయ్య, పి. గోపీనాథ్, కె. నారాయణ, పి. బాలకృష్ణ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రవి కుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ దొర, ఎస్. బన్సీలాల్, ఏఓజె కిరణ్ కుమార్, జిల్లా కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దమ్మపేటలో రూ.1.7 లక్షలతో తప్పిపోయిన వ్యక్తి



**దమ్మపేట, ఆగష్టు 23, (ప్రజాజ్యోతి):** దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి తప్పిపోయినట్లు ఫిర్యాదు నమోదైంది. దమ్మపేట గ్రామానికి చెందిన తల్లిబోయిన రాము ఈ నెల 18వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు తన ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. రూ.1,70,000 విలువైన భూమి అమ్మకం డబ్బులతో వెళ్ళిన రాము తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయమై తల్లిబోయిన రాము భార్య తల్లిబోయిన స్వాతి పోలీస్ స్టేషన్లో 23 తేదీన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు స్వాతి తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త తల్లిబోయిన రాము గురించి చుట్టుపక్కల గ్రామాలలో వెతికారని, కానీ ఎక్కడా కనిపించలేదని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు Cr.No.206/2025 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు ఎవరికైనా తల్లిబోయిన రాము గురించి సమాచారం తెలిస్తే దమ్మపేట పోలీసులకు లేదా ఫిర్యాదుదారుడు తల్లిబోయిన స్వాతి (సెల్: 9701456740) కి తెలియజేయగలరని కోరారు..

# కల్తీ మద్యం దందాలో.. కార్యదర్శి




**టేకులపల్లి, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి) :** చేసేది పంచాయతీ కార్యదర్శి... అంతేకాక కాంట్రాక్టర్ గా మారి చివరకు కల్తీ మద్యం దందాకు దిగాడు. ప్రతి నెల జీతం సరిపోక అనధికారిక కాంట్రాక్టర్ అవతారమెత్తి, ఆ రెండు విధాలుగా డబ్బు సరిపోవడం లేదనే అత్యాశతో చివరకు కల్తీ మద్యంలోనూ తన ప్రావీణ్యాన్ని కొనసాగించాలని బొక్క బోర్ల పట్టాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం తడికల పూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓర్సు గోపాలకృష్ణ ప్రభుత్వ వేతనం సరిపోక మిషన్ భగీరథ కాంట్రాక్టు పనులు, ప్రభుత్వ భవనాలకు రంగులు వేసే కాంట్రాక్టు, చెప్తా వర్క్ లతో అడ్డదారిలో బాగానే సంపాదించినట్టు సమాచారం. అంతేకాకుండా గత కొన్ని రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా పలువురు పంచాయతీ కార్యదర్శుల ఫేక్ అటెండెన్స్ లో సైతం షోకాజ్ నోటీసు అందుకున్న దాఖాలాలు ఉన్నాయి. సారుకు ఈ ఆదాయం సరిపోవడం లేదని అత్యాశతో మహారాష్ట్ర నుండి మద్యంలో కలిపే స్పిరిట్ ను తెప్పించి కల్తీ చేస్తున్న సమయంలో మహబూబాబాద్ జిల్లా పోలీసులు, అబ్కారి శాఖ అధికారుల సంయుక్త దాడులలో ఆ పంచాయతీ కార్యదర్శి బాగోతం బట్టబయలైంది. ఎంచక్కా అధికారులకు చిక్కి కేసు పాలు అయ్యాడు. ముఖ్యంగా ఆయా పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో పలు అక్రమాలకు పాల్పడినట్లు బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. ఇతని వ్యవహార శైలిపై ఆయా పంచాయతీల ప్రజలు అధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. ప్రజల ఫిర్యాదులు అధికారులు పట్టించుకోకపోవడం, విచారణ చేయకపోవడం, ఎలాంటి శాఖా పరమైన చర్యలు తీసుకోవడం వల్లనే తనను ఎవరు ఏమి చేయలేరనే ధీమాలో ఇలా ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక, జిల్లా అధికారులు ఇతగాడి వైఖరి పై ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకున్నట్లయితే, ఇలా కల్తీ మద్యం దందాలో ముద్దాయిగా దొరికి కేసులపాలై ఒక పంచాయతీ కార్యదర్శి గా నిర్వహిస్తున్న వ్యక్తి అని పోలీసుల ఎఫ్ఐఆర్ లో నమోదు కాకపోయేదని ఆయా పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.


## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజాజ్యోతి):** స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శనివారం నాడు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. రానున్న గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు. శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం, టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని అన్నారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంధకారంలో ఆరవ వార్డు - వీది లైట్లు లేక ఇక్కట్లు.

- **చీకటిలో మ్రగ్గుతున్న గ్రామస్థులు-పట్టించుకోని పంచాయతీ సిబ్బంది.**




**దమ్మపేట, ఆగష్టు 23,(ప్రజాజ్యోతి):** దమ్మపేట పట్టణంలోని ఆరవ వార్డు గత కొన్ని రోజులు గా అంధకారంలో మ్రగ్గుతోంది. చీకటి పడితే చాలు రోడ్డు ఎక్కడానికే గృహస్థులు బయపడుతున్నారు.ఎందుకంటే చుట్టూ ముళ్ళపొదలు ,చెత్త ,చెదారం ,రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు తో అలుముకున్నాయి. వీది లైట్లు లేవని పంచాయతీ సిబ్బందికి తెలియజేసినప్పటికి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆవేదనకు లోనవుతున్నారు. అసలే వీది కుక్కలు తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు ఉండనే ఉన్నాయి. దానితో పాటుగా వీది లైట్లు లేకపోతే ప్రజలు ఎన్ని అవస్థలు పడుతున్నరనే సంగతి అధికారులు ఆలోచించాలని కోరుతున్నారు. ముఖ్యంగా వీది లైట్లు లేకపోతే పాములు సంచరించే అవకాశం ఉంది. పాడుపడిన ఇండ్లను పట్టించుకోకుండా ఉండటంతో వాటిలో విషసర్పాలు కాపురాలు ఉంటున్నాయని ,వాటికి తోడుగా లైట్లు కొరత ఉండటంతో ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.వీదిలైట్లు లేకపోవడంతో ఒక ప్రక్కన దొంగలబెడద ,మరొక ప్రక్క ప్రమాదాలు ,ఇంకో ప్రక్కన విష సర్పాలకు అవకాశాలు ఇస్తున్నట్లు ఉంది. ఈ విషయం పంచాయతీ సిబ్బంది దృష్టికి చేరవేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని స్థానికులు గొల్లుమంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్థానిక సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదలవద్దని ప్రజలు కోరుతున్నారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

- ఐ.యల్.పి.ఏ. జిల్లా కన్వీనర్ గోపి కృష్ణ




**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి ):** బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఎన్రోల్ అయిన న్యాయవాదులు అందరికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని, ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ జిల్లా కార్యాలయం లో అడ్వకేట్ యర్రపాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన క్రియాశీలక సభ్యులు సమావేశంలో గోపి కృష్ణ మాట్లాడుతూ న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న హెల్త్ కార్డులు, 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం లేదని, తద్వారా గత ఆరు సంవత్సరాలుగా కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోరవ తీస్కోని ఈ సమస్య పరిష్కారించాలని గోపి కృష్ణ డిమాండ్ చేశారు. ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో న్యాయవాదుల అభివృద్ధి కోసం, న్యాయవాదులకు అన్ని రంగాల్లో సమాన హక్కులు రావడం కోసం పని చేస్తుందని తెలియ స్పష్టం చేసారు. పూలే, అంబేద్కర్, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఐ.యల్.పి.ఏ లో యువ న్యాయవాదులు చేరి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్టుల్లో ఈ వారం లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్.పి.ఏ భాధ్యులు అడ్వకేట్స్ యర్రపాటి కృష్ణ, అంబటి రమేష్, డి.సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, యస్. భానుప్రియ, మారపాక రమేష్, కాకాటి నీలివేణి, నందిని, అంకుష్ పాష, థరావత్ రాధ కృష్ణా, బేబి షామిలి, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలువ నీళ్లు తక్షణమే రైతులకు ఇవ్వాలి

- బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ వినతి పత్రం.



**జూలూరుపాడు, ఆగష్టు 23(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి కొద్దిసేపు నిరసన తెలియజేసి అనంతరం తాసిల్దార్ కు సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ సీతారామ కాలువ నీటిని తక్షణమే జూలూరుపాడు మండల ప్రాంత రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం అందించాలని డిమాండ్ చేశారు, సీతారామ కాలువను స్థానిక ప్రాంతాల నుండి వేరే జిల్లాలకు తీసుకువెళ్లి స్థానిక రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అలా కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని ఆరోపించారు ఒక పార్టీకే కాకుండా ప్రతి బీదవానికి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పెన్షన్లతో పాటు రేషన్ కార్డులు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చిలుకూరి రమేష్, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మండల అధ్యక్షులు భుక్య రమేష్, నున్న రమేష్,మాదినేని సతీష్, సిరి పురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు దొర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను సంరక్షించాలి



**ఇల్లందు, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:** నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ అన్నారు. శనివారం చెరు వు కట్ట కాళీ మాత టెంపుల్ వద్ద మ హిళా సంఘాలచే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యమని తెలిపారు. ప్రతి రోజు నాటిన మొక్కలకు నీరు పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లాల్య, ఆర్ఐ శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలక మండలి నిర్ణయం పై భక్తుల ఆశ్చర్యం

**భద్రాచలం టౌన్, ఆగష్టు 23(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల సాయిబాబా ఆలయ పాలకమండలి తీసుకున్న ఒక నిర్ణయం భక్తులను ఆఖరికి కొంతమంది పాలకమండలి సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసిందని తెలుస్తుంది. కొబ్బరికాయల వేలం పాట గతంలో లక్షలాది రూపాయలకు పాడుకున్న దాఖలాలు ఉన్నాయి. అలా పాట డబ్బుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా పారదర్శకంగా ఆలయానికి వినియోగించేవారు. కానీ ఈ సంవత్సరం ఈ పాలకమండలి ఎటువంటి వేలంపాట నోటీసు పెట్టకుండా పాలకమండలిలో పెద్దలు తమకు అనుకూలమైన వారికి 41 వేల రూపాయలకి కొబ్బరికాయల పాట ఇవ్వడం అనేక మందిని ఆశ్చర్యానికి గురిచేసింది. సహజంగా గతంలో పాటకు కొంత పెచ్చు లో వస్తేనే వేలంపాట ఇవ్వడం సాధారణంగా జరుగుతుంది. అంతర్గత ఒప్పందాలతో పాలకమండలి ఏర్పడిందని భిన్నాభిప్రాయాలు భక్తులలో వ్యక్తమవుతున్న తరుణంలో ఇటువంటి స్వతంత్ర నిర్ణయాలు ఆలయానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉన్నాయనే భావన కలుగుతుంది. తక్షణమే కొబ్బరికాయల వేలం పాటను బహిరంగంగా నోటీసు ఇచ్చి పాటలో పెచ్చుకు పాడుకున్న వారికి అప్పజెప్పేందుకు పాలకమండలి చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## 4లీటర్ల నాటు సారా పట్టివేత

- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**టేకులపల్లి,ఆగష్టు 23,ప్రజా జ్యోతి:** ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు టేకులపల్లి మండలంలోని బోడు, సుక్కాలబో డు,రేగుల తండ, టేకులపల్లి, బొమ్మనపల్లి, సూర్యతండా, చంద్రుతండా గ్రామాలలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించగా ధారావత్ నాగరాజు, గుగ్గిల రవి అను వ్యక్తుల వద్ద (04) లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని, వారిపై మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం సిబ్బంది రామక్రిష్ణ గౌడ్, వెంకట నారాయణ,సుమంత్, రమేష్ పాల్గొన్నారు.

## మాలలారా మేల్కోండి

- ఇకనైనా ఐక్యమై కదిలి రండి
- పినపాక నియోజకవర్గం మాలజన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ పిలుపు.



**అశ్వాపురం, ఆగస్టు 23, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో పినపాక నియోజకవర్గం మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ మాట్లాడుతూ స్పందన లేని పోరాటం వ్యర్థం .. మాలల ఐక్యత కోసం పోరాటం.. ...రండి కదలి రండి ఆలోచించండి... మాలల ఐక్యత పోరాటం .. రేపటి మన తరం వాళ్లకి స్ఫూర్తిదాయకం . . మన మాల సమాజాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం... గత చరిత్ర.. చూస్తే మాలలే.. పోరాటం చేసి _ _ వీరులుగా నిలిచారు... అలాంటి మాల సమాజంలో పుట్టిన మనం.. మౌనంగా ఉండడం... చాలా బాధాకరంగా ఉంది... మౌనం మంచిది కాదు.. మాల సమాజాన్ని నాశనం చేస్తుంది... ప్రశ్నించేవాడు లేకపోతే... బెదిరించే వాడిదే రాజ్యం అవుతుంది ...బలహీన పడిపోతాం ఆలోచించండి.. ఇకనైనా ఐక్యంగా ఉందాం... మాలల బలం బలగం చూపిస్తాం... దయచేసి .మేధావులు.. విద్యావేత్తలు ..రాజకీయ నాయకులు... .. మాల అన్నా తమ్ములు.. అక్క చెల్లెలు.. మాల ఆత్మ అభిమానులు.. కలిసి రండి ముందుకు సాగుతూ మన ఐక్యతను తెలియజేద్దాం ... మాల జాతి గౌరవాన్ని కాపాడండి..

## కిన్నెరసాని సందర్శించిన పూణే బృందం సభ్యులు



**పాల్వంచ(రూరల్ ),ఆగష్టు 23,ప్రజా జ్యోతి:** మండల పరిధిలో ని, కిన్నెరసాని ని యాత్రికులకు కోసం,గౌరవ జిల్లా కలెక్టర్ సూచన మేరకు కిన్నెరసాని సందర్శనకు వచ్చే సాహస యాత్రికులకు జిప్ లైన్ ద్వారా ద్వీపం వద్దకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయుటకు,నెయిల్ అడ్వెంచర్, పూణే కు చెందిన పంకజ్ కుమేరియా బృందం సభ్యులు కిన్నెరసాని లో పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ పరంధామ రెడ్డి,ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి,ఎంపీఓ చెన్న కేశవులు,ఏపిఎం మీరాభి, కార్యదర్శి శ్రీనివాస్,టూరిజం, అటవీశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సురవరంకు ఘన నివాళులు



**ఇల్లందు, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:** సిపిఐ జాతీయ నేత, మాజీ యంపి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి శనివారం విఠల్ రావు భవన్ లో ఇల్లందు సిపిఐ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య లు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా మొదలైన ఆయన ప్రస్థానం నల్గొండ లోక్ సభ అభ్యర్థిగా 1988, 2004 పోటీ చేసి గెలుపొందారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారని, 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 2012లో పాట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని, మూడు దఫాలుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తెలుగు నేతగా ఉన్నారని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించారని, తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు గుగులోత్ కృష్ణ, సిపిఐ నాయకులు మోజెస్, బుల్లి కొమరయ్య, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మీనారాయణ, వడ్ల శీను, వలి, ఆలం రాఘవేంద్రరావు, ఆంజనేయులు గౌడ్, రాందాస్, సాంబమూర్తి, యాదగిరి, హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణి చేసిన శ్రీదేవి



**ఇల్లందు, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:** వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే మొక్కలను మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారికీ ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటారన్నారు. అంతేకాకుండా నాటిన ప్రతి మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ ఉపేందర్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకి దోమల మందు పిచికారి :డాక్టర్ మధు



**పినపాక, ఆగస్టు 23(ప్రజాజ్యోతి ):**పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు రోగాలకు దూరంగా ఉండవచ్చని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు సూచించారు. శనివారం ఆయన పినపాక మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి జ్వర సర్వే నిర్వహిస్తూ పలు గృహాలను సందర్శించారు. దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. డెంగ్యూ నివారణ కోసం దోమల నివారణ మందును పిచికారి చేశారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి, హెచ్ ఈ ఓ హనుమంతు, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఎంటీఎస్ అరుణ్ బాబు, ఏఎన్ఎం పార్వతి, ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా చంద్ర



**జూలూరుపాడు, ఆగష్టు 23(ప్రజాజ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఆగష్టు 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవంగా చంద్ర నరేంద్ర కుమార్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, విద్యార్థి రాజకీయాల నుంచి AISFరాష్ట్ర నాయకులుగా , సిపిఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గా,సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా గతంలో పనిచేసి ప్రముఖ న్యాయవాదిగా ఉన్న నరేంద్ర కుమార్ ప్రస్తుతం సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు గా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం AIKS భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా, సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు, ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన రాష్ట్ర మహాసభ లో ఆయనను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు కు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు రావు కు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబీర్ పాషా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంకు స్పీకర్ నోటీసులు...?

- బీఆర్ఎస్ ఫిర్యాదుపై వివరణ ఇవ్వాలని ఆదేశం
- భద్రాచలంలో ఉత్కంఠను రేపిన నోటీసుల అంశం
- స్పీకర్ నోటీసులకు స్పందించని ఎమ్మెల్యే

**భద్రాచలం, ఆగస్టు 23,ప్రజాజ్యోతి :**భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకు స్పీకర్ నుంచి నోటీసులు అందినట్టు విశ్వసనీయంగా తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన తెల్లం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పేరుతో పార్టీ పిరాయింపు చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ అంశానికి సంబంధించి గతంలో బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా స్పీకర్ను పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో వివరణ ఇవ్వాలని జూలై 25న తీర్పు ఇవ్వగా ఎట్టకేలకు స్పీకర్ భద్రాచలం ఎమ్మెల్యేకు నోటీసులు పంపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా స్పీకర్ పంపిన నోటీసుల విషయమై పలువురు మీడియా ప్రతినిధులు ఆయన్ను కలిసేందుకు ప్రయత్నించగా దీనికి ఎమ్మెల్యే స్పందించలేదు. ఈ నోటీసుల అంశం భద్రాచలంలో తీవ్ర ఉత్కంఠను రేపుతుంది. గత కొన్ని రోజులుగా ఉప ఎన్నిక వస్తుందన్న ఊహాగానాలతో భద్రాచలంలో జోరుగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో నోటీసుల అంశం తెరపైకి రావడం మరింత ఆసక్తిని కలిగిస్తుంది.

# చంద్రుగొండలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయండి

- జిల్లా కలెక్టర్ ను కలిసి కోరిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్
- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్



**చంద్రుగొండ ఆగష్టు 23 ప్రజా జ్యోతి:** చంద్రుగొండ మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిన్న శెట్టి మహేష్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... చంద్రుగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి అనువైన స్థలం అందుబాటులో ఉన్నదని. ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి గ్రంధాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. మండల కేంద్రంలో గ్రంథాలయం లేకపోవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, గ్రూప్ వన్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రంథాలయం కోసం కొత్తగూడెం సత్తుపల్లి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని. విద్యార్థులు నిరుద్యోగులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా గ్రంథాలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కముడి లక్ష్మీనారాయణ, భూక్యా నరేష్, సయ్యద్ మజీద్, దారావత్ శివ, అనిరుద్, బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తోలితే చర్యలు తప్పవు

- మట్టి తవ్వకాల ప్రదేశాలను పరిశీలించిన మైన్స్ ఏ.డి దినేష్



**జూలూరుపాడు, ఆగష్టు 23( ప్రజా జ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో అక్రమంగా మట్టి తోలకాలు గత కొంతకాలంగా జరుగుతున్నాయి అయితే ఈ క్రమంలో కొందరు ఇందిరమ్మ ఇండ్లకు మట్టి తోలాలని సాకుతో మట్టిని ఇతరులకు అమ్ముకోవడం చేస్తున్నారు ఈ క్రమంలో కొత్తగూడెం మైన్స్ ఏ.డి దినేష్ స్పందించారు మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని ఆయన స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ తో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ కు కొన్ని సూచనలు చేశారు. అనంతరం తాసిల్దార్ ఆధ్వర్యంలో జెసిపి యజమానులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారితో చర్చించారు అక్రమంగా మట్టి తోలకాలు చేస్తే చర్యలు ఉంటాయని మట్టి తోలకాలు జరపాలంటే అనుమతి తీసుకోవాల్సిందే అని సూచించారు అనుమతులు లేకుండా మట్టి తొలకాలుచేస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై బాధావత్ రవి. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణలు పాల్గొన్నారు.

## భద్రాద్రి వద్ద గోదావరి తగ్గుముఖం

- వరద తగ్గడంతో బురదమయంగా మారిన కల్యాణకట్ట, స్నానాలఘాట్





**భద్రాచలం, ఆగస్టు 23,ప్రజాజ్యోతి :**భద్రాచలం వద్ద గోదావరి శనివారం మరింత తగ్గుముఖం పట్టింది. ఉదయం 7 గంటలకు 39.20 అడుగులు, 10 గంటలకు 38.10, మధ్యాహ్నం 1గంటకు 37.10, సాయంత్రం 4 గంటలకు 36.70 అడుగులకు చేరుకుని నిదానంగా గోదావరి ప్రవహిస్తుంది. గోదావరి వరదనీటి మట్టం సాధారణ స్థాయికి చేరుకుని ప్రవహించడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో భద్రాచలం రామాలయం సమీపంలోని కల్యాణకట్ట, స్నానాలఘాట్ వద్ద బురదపేరుకుపోయి కనిపించింది. వరద పూర్తిగా తగ్గిన తర్వాత పంచాయతీ సిబ్బంది సిల్ట్ను తొలగించే పనుల్లో నిమగ్నమవుతారు. గోదావరి వరద తగ్గిన నేపథ్యంలో భద్రాచలం–చర్ల, భద్రాచలం–కూనవరం, భద్రాచలం– చింతూరు మార్గాలకు రాకపోకలు సైతం ప్రారంభమయ్యాయి. గోదావరి శాంతించడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ప్రస్తుతం 36.70 అడుగుల వద్ద ప్రవహిస్తున్న గోదావరి నుంచి 6.53 లక్షల క్యూసెక్కుల నీరు కిందకు వెళుతున్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.

## సురవరం ఇక లేరు

- సూరవరం సుధాకర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేని
- సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రాంచందర్



**టేకులపల్లి,ఆగష్టు23,ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నేత.ల్,మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ జిల్లా రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరవలేని అని వారు అన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు రామచందర్ అన్నారు.సిపిఐ మండల నాయకులు సురవరంసుధాకర్ రెడ్డికి శనివారం ఘన నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజల గురించి ఆలోచించి వారి కోసమే పనిచేసిన సుధాకర్ రెడ్డి ఇంక లేరు అంటే నమ్మలేకపోతున్నాం అని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరడం అంటే ఆషామాషీ కాదని వారన్నారు .ఏ పదవిలో ఉన్న విలువలతో రాజీ పడకుండా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా,కార్మిక నాయకుడిగా,ఉద్యమ నేతగా క్రియాశీలక నాయకుడు,పార్టీకి పనిచేసిన వారికి కష్టకాలంలో ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల సహాయ కార్యదర్శి ఐత శ్రీరాములు, గుగులోతు శ్రీను , మల్లయ్య ,శ్యాం బాబు, ప్రసాద్, చింటూ, సోనీ, హాంజీ ,సంతోషమా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 23,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, ని త్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణానికి సహకరించాలి: కలెక్టర్‌కు వినతి



**దమ్మపేట, ఆగష్టు 23,(ప్రజాజ్యోతి):** జిల్లాలోని దమ్మపేట, చంద్రు గొండ మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో ఒక బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ జితేష్ వి. పాటిల్‌కు వినతి పత్రం అందజేసారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలో గ్రంథాలయాల ప్రాముఖ్యత, వాటి ఆవశ్యకతను వారు కలెక్టర్‌కు వివరించారు.

**››› గ్రంథాలయాలకు పెరుగుతున్న ఆదరణ.**

చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు ప్రజల నుంచి, ముఖ్యంగా యువత నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాలపై ఆధారపడుతున్నారని, వారికి సరైన వసతులు కల్పిస్తే వారి భవిష్యత్తుకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. అలాగే, ప్రజల్లో పఠనాసక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, చంద్రుగొండ, దమ్మపేట మండలాల్లో కొత్త భవనాల నిర్మాణం అత్యవసరం అని పేర్కొన్నారు.

**››› కలెక్టర్ సానుకూల స్పందన.**

చైర్మన్ వినతిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని ఆయన అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యువత భవిష్యత్తుకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి, మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు, మాజీ సర్పంచ్ శివ, ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించాలి

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం




**టేకులపల్లి, ఆగష్టు 23,ప్రజాజ్యోతి:** మండలం లోని జూనియర్ కాలేజిలో మండల మహాసభను శనివారం నిర్వహించారు. టేకులపల్లి మండల నాయకులు ఎ.లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జిల్లా కార్యదర్శి జె. గణేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని వారు ఆరోపించారు.సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం నిర్లక్ష్యపు ధోరణి అని వారు ఆరోపించారు. ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తుంది అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని వారు ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని వారు ఆరోపించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించే పరిస్థితి లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని అని అన్నారు. ఇలాంటి తరుణంలో విద్యా రంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈకార్యక్రమం లో నాయకులు ఎ. లోకేష్.బి. ప్రశాంత్. రాజేశ్వరి ఉష. దీపిక. సాయి కిరణ్ ఎం. ఉపేందర్ తిలక్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కుళ్లిన మృతదేహం లభ్యం

**భద్రాచలం, ఆగస్టు 23,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని టీవీ స్టేషన్ వెనుక ఉన్న టవర్ సమీపంలో కుళ్లిన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి భద్రపరిచారు. మృతిచెందిన వ్యక్తి పేరు, వయస్సు తదితర వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

# చెన్నంపాడు, యర్రంపాడులో వైద్య శిబిరం



**చర్ల, ఆగష్టు 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చెన్నంపాడు, యర్రంపాడు గ్రామాల్లో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో ఆరుగురికి జ్వరం ఉన్న వారికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించటం జరిగింది వారికి మలేరియా లేదు అని వారికి మాములు జ్వరం అని గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాల్లో సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగిందిరెండు గ్రామాల్లో కూడా రాపిడ్ ఫీవర్ సర్వే చేయించడం జరిగింది.చిన్నపిల్లకు వ్యాధినిరోధక టీకాలు వెయ్యడం జరిగింది. పిల్ల తల్లులనుగర్భిణీ స్త్రీలను పరీక్షించడంజరిగింది. గర్భిణి స్త్రీలు సురక్షితమైన ప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావాలని చెప్పడం జరిగింది.ఎవిరికైనా జ్వరం వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి కి రావాలి అని అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది.అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలనిదోమ తెరలను వినియోగించుకోవలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోడాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ, రాజేశ్వరి ఏ ఎన్ యమ్, సుబ్బారావు, వరప్రసాద్వేణు హెల్త్ అసిస్టెంట్ ,ఆశా కార్యకర్తలుదేవి , సోమమ్మ, తదితరులు పాల్గోనడం జరిగింది.

# పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

**ములకలపల్లి, ఆగస్ట్ 23, ప్రజా జ్యోతి:** మండలంలో నెలకొని ఉన్న పారిశుధ్య సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని డ్రైనేజీ సమస్యలు, అపరిశుభ్రత వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర అంటువ్యాధులు ప్రబలే పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నూపా భాస్కర్ మాట్లాడుతూ, గ్రామాల్లో మురికికాలువలు సరిగ్గా శుభ్రం చేయకపోవడం, రోడ్ల మరమ్మతులు ఆలస్యం కావడం వలన ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్యను పెంచాలని, పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ సెంటర్లలో 24 గంటలు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు, పంచాయతీ కార్యదర్శుల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ప్రజా ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, మండల నాయకులు నకిరకంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, బండారు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఆగష్టు 23,(ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ఈ రోజు హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం స్వయంగా ఆ దరఖాస్తులను ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో ఆ శాఖ అధికారులకు అందజేశారు.

# మండల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం

- బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసచారి



**ఆళ్ళపల్లి. ఆగస్టు23. ప్రజాజ్యోతి:** ఆళ్లపల్లి మండల బిజెపి అధ్యక్షులు మండల వ్యాప్తంగా ఉన్నటువంటివి పలు సమస్యలపై ఎమ్మార్వో కి వినతి పత్రం. పోడు భూముల పట్టా మంజూరు అర్హులందరికీ ఇవ్వాలని రేషన్ కార్డులు వెరిఫికేషన్ మల్లి జరిపించి రాని వాళ్ళని ఇవ్వాలని. ఆశ్రయం లేనటువంటి వారిని గుర్తించి పక్క ఇందిరమ్మ ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని.ఎంజీఎన్ఆర్ఇజిఎస్ పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని.అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం గుర్తించి రైతుల ఖాతాలో నష్టపరిహారం జమ అయ్యే విధంగా చూడాలని. రైతులకు పంటల అనుగుణంగా యూరియా ఎరువులను నోటిఫైడ్ ధరలకు రైతులందరికీ అందించాలని. అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి.కొమరం లక్ష్మయ్య. పూనెం వెంకటేష్.బొమ్మల రాంబాబు. పూనేం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మృతి పార్టీకి తీరని లోటు



**ములకలపల్లి, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:** సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక ములకలపల్లి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సాధాన. 18 ఎల్లకే పౌరలకి ఓటు హక్కు లాంటి ప్రధాన హక్కులు సాధించిన గొప్ప నాయకులు సుధాకర్ రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి ఎండీ యూసుఫ్, జిల్లా సమితి సభ్యులు నరాటి రమేష్, అనుముల సాయి, నకిరిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, వీరు నాయక్, ఇమాన్యల్, వెంకటేష్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.